క్లుప్తంగా

చర్చికి వితరణ

రఘునాథపాలెం: మండల పరిధిలోని మంచుకొండ కృప యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మంచుకొండ చర్చిలో క్రైస్తవుల సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపకుడు మంద సంజీవరావు వైరా చర్చి పాస్టర్ మోదుగురాజ్‌కు రూ.6వేలు విలువైన హ్యాండ్ మైక్‌సెట్‌ను వితరణ చేయగా.. కొణిజర్ల మండలంలో పాస్టర్ అబ్రహం ఆధ్వర్యంలో కొనసాగుతున్న చర్చి నిర్మాణానికి సంఘం తరఫున రూ.5 వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమోతి గాస్పటల్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు బ్రదర్ తిమోతి, లోయి తిమోతి, మంచుకొండ యువజన సంఘం ఉపాధ్యక్షుడు మారుపాక పృథ్వి, గౌరవ అధ్యక్షుడు పసలపూడి రమేష్, ట్రెజరర్ మంద నాగమణి, కార్యదర్శి సిలుమలు పూజ, సుశేషం, ప్రభాకర్, కీర్తన, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురంలో ఫిట్స్‌తో మృతి చెందిన శ్యామిలేటి మల్సూర్ కుటుంబానికి ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో రూ.4 వేల నగదు, 25 కేజీల బియ్యాన్ని మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

కూసుమంచి: మండలంలోని కేశ్వాపురానికి చెందిన నల్లమల కృష్ణబాయి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేశ్వాపురంలో ఒంటరిగా ఉంటున్న ఆమెకు 19వ తేదీన సూర్యాపేటలో ఉండే కుమార్తె ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఇంటికి వచ్చి చూసే సరికి కృష్ణబాయి లేదు. ఈసందర్భంగా 'నా కోసం వెతకవద్దు'అని రాసి ఉన్న లేఖ లభించడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అదనపు కలెక్టర్‌కు సాధారణ వైద్య పరీక్షలు

ఖమ్మం వైద్యవిభాగం: పెద్దాస్పత్రిలో అదనపు కలెక్టర్ మధుసూదన్ సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మంగళవారం ఆయన ఆస్పత్రికి రాగా పలు విభాగాల వైద్యులు 2డీ ఎకో, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించారు. ఆయన వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వర్లు, వైద్యులు సురేష్, నాగేశ్వరరావు, చైతన్య, సీతారామ్ ఉన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలివ్వాలి

ఖమ్మం సహకారనగర్: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు గత మూడు, నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వేతనాలు ఇప్పించాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డీపీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమర్లపుడి అప్పారావు, పగిడికత్తుల రాందాస్‌లు మాట్లాడుతూ.. వేతనాలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు ఆవుల అశోక్, వర్కర్స్ సంఘం నాయకులు వెంకటేశ్వరావు, నారాయణ, రవికుమార్, సైదులు, రాజు, భిక్షం, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు పెన్నులు, కంపాక్స్ బాక్సులు..

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపూడి పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం పూర్వ విద్యార్థులు కంబాక్స్ బాక్సులు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు జోనెబోయిన నవీన్, కుదురుపాక సాయి, షేక్.నాగుల్ మీరా, జిన్నక మహేష్, నారపోగు పవన్, పావురాల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల రమేష్, చిమ్మపూడి గ్రామ కమిటీల తరపున పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

'కంటి వెలుగు' ప్రారంభం

తిరుమలాయపాలెం: మండల పరిధిలోని సోలీపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ఎంపీపీ బోడ మంగీలాల్ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం ఎంపీఓ రాజేశ్వరి సర్పంచ్ హలావత్ జ్యోతి శ్రీనివాస్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సార్
వినోద	బలగం
సాయిరాం	ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి
ఆదిత్య	కబ్జ
శ్రీనివాస	దాస్ కా దమ్కి
సుందర్	రంగమార్తాండ

- ఖమ్మంవ్యవసాయం

'ఉగాది' సంబరాలు

నగరంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యజమాన్యాలు విద్యార్థులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉగాది పండుగ ప్రాధాన్యతను తెలియజేయటంతో పాటు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

– ఖమ్మం సహకారనగర్



త్రివేణి పాఠశాలలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్



సర్వజ్ఞ పాఠశాలలో చిన్నారులతో వేడుకలు నిర్వహిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్



రెజొనెన్స్ (శ్రీనగర్) పాఠశాలలో.. డైరెక్టర్లు శ్రీధర్‌రావు, కృష్ణవేణి తదితరులు



చిన్నారులతో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణచైతన్య

సందడిగా 'బ్లూమింగ్ మైండ్' వార్షికోత్సవం..

ఖమ్మంఅర్బన్: నగరంలోని బల్లేపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ వార్షికోత్సవ వేడుక మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కమాండింగ్ అధికారి కల్నాల్ స్మిత్ కర్కి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వారి బంగారు భవిష్యత్‌ను పాఠశాలస్థాయి నుంచే అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం ఖమ్మం జిల్లా విద్యాశాధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యను అందించి తల్లిదండ్రుల ఆశలు వమ్ముకాకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని తెలిపారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్, పాఠశాల చైర్మన్ బీరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కరెస్పాండంట్ పి.అశోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కమాండింగ్ అధికారి కల్నాల్ స్మిత్ కర్కి, తదితరులు



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన..

'బొమ్మ'లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం..



విద్యార్థులకు సూచనలు చేస్తున్న కంపెనీ బాధ్యులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని బొమ్మ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. ఇంటెలిజెంట్ కంప్యూటరింగ్, డేటా సైన్స్ తదితర వాటిపై వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ కంపెనీ రిసోర్స్‌పర్సన్స్ ఎల్.కుషకుమార్, అభినయరెడ్డిలు కంప్యూటర్ రంగంలో వస్తున్నా విశేష మార్పులు, అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బొమ్మ సర్వప్రసాద్, ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'డేర్'లో సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ..

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యనారాయణపురంలో గల డేర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కోసం నైపుణ్యాల సాధనకు మంగళవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ దరిపల్లి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉపాధి అవకాశాలకు కావాల్సిన రోబోటిక్స్, జావా, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ సతీష్, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

బాల కవి సమ్మేళనం..

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ కవితల దినోత్సవం, ఉగాది పండుగను పురష్కరించుకుని మంగళవారం బాల కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు వచ్చి పాఠశాలను అరటి ఆకులు, పచ్చని తోరణాలతో అలంకరించారు. అనంతరం విద్యార్థులకు కవితలపై పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఆదిత్య కుమార్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



కవి సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

'గీతాంజలి'లో కల్చరల్ ఫెస్ట్..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని గీతాంజలి పాఠశాలలో 'తరంగ ఏ వైబ్రేషన్ ఆఫ్ మ్యూజిక్'పేరుతో నిర్వహించిన కల్చరల్ ఫెస్ట్‌ను మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సైకియాట్రిస్టు ఆర్.సతీష్‌బాబు జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ అప్పారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్సాహంగా ఉండేందుకు కల్చరల్ ఫెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సతీష్‌బాబు, పక్కన కరస్పాండెంట్ అప్పారావు, డైరెక్టర్లు పద్మ, అరుణ్

మామిడి మేళా ప్రారంభం..

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్, గాంధీచౌక్‌లోని మద్దిబాబు కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి మేళా మంగళవారం ప్రారంభమైంది. కామేపల్లి మండలం గోవింద్రాలకు చెందిన రైతు బానోత్ లక్ష్మణ్‌నాయక్ ఈ మేళాను ఏర్పాటుచేయగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమాధికారి జి.అనసూయ సందర్శించారు. అనంతరం రైతు మాట్లాడుతూ 11 ఏళ్లుగా ఎలాంటి రసాయనాలు వాడకుండా మాగబెట్టిన మామిడి పండ్లు విక్రయిస్తున్నట్లు తెలిపారు.



మామిడి పండ్లను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి అనసూయ

బీఆర్‌ఎస్‌తోనే బంగారు బాటలు సాధ్యం

కామేపల్లి(కారేపల్లి): తెలంగాణ రాష్ట్ర ప్రజల బంగారు బాటలు బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ఇల్లెందు ఎమ్మెల్యే బాణోతు హరిప్రియనాయక్ అన్నారు. మంగళవారం కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. 10 గ్రామ పంచాయతీలను ఒక యూనిట్‌గా తీసుకొని పార్టీ ముఖ్య కార్యకర్తలతో వచ్చే నెల 20వ తేదీ వరకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోతు సునీత, మండల అధ్యక్షుడు ధనియాకుల హనుమంతరావు, పీఏసీఎస్ చైర్మన్ తీర్థాల చిదంబరరావు, మల్లెంపాటి శ్రీనివాసరావు, భాస్కర్, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, వడియాల కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

'కస్తూర్బా' విద్యార్థినులకు ఆయుష్ కిట్ల పంపిణీ



కూసుమంచి: ఆయుష్ కిట్ అందిస్తున్న వైద్యులు, ఎస్ఓలు

కూసుమంచి/రఘునాథపాలెం/తిరుమలాయపాలెం: మండలాల్లోని కస్తూర్బాలో ఇంటర్, పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఆయుష్ విభాగం వైద్యులు ఉపేందర్, ఎం.నీలిమ, కనకలక్ష్మి, కస్తూర్బా ఎస్ఓలు అజితకుమారి, లత, రమాకుమారి వీటిని అందించారు. బాలికలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే న్యూట్రిషియన్ ఫుడ్ అయిన రాగి లడ్డులను అందించినట్లు వైద్యులు తెలిపారు. రఘునాథపాలెం కస్తూర్బాలో సర్పంచ్ గుడిపుడి శారదరామారావు పాల్గొని కిట్లు అందించారు. తిరుమలాయపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఫార్మసిస్టు నరేష్, వజ్రమ్మ, వెంకటరాజు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ ప్రచార పరిషత్‌లో పంచాంగ శ్రవణం

రేపటి నుంచి రామాయణ సప్తాహ మహోత్సవం

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉగాది పండగ సందర్భంగా శ్రీ శోభకృత్ నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం ఉంటుందని కార్యక్రమ పర్యవేక్షకుడు కర్నాటి రామకృష్ణారెడ్డి మంగళవారం తెలిపారు.డాక్టర్ కె.కోదండరామాచార్యులు, రామడుగు నర్సింహాచార్యులు పంచాంగ శ్రవణం, విశిష్టతను వివరిస్తారని తెలిపారు. అదేవిధంగా శ్రీరామ నవమి సందర్భంగా గురువారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ఖమ్మం నగరంలోని శాంతినగర్ శ్రీ కోదండ సీతారామాలయంలో రామాయణ సప్తాహ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, భక్తులు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జీచే విచారణ జరిపించి ,చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ ఆఫ్ ఇండియా పార్టీ(ఆర్పీఐ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరికంటి సంజీవరావు డిమాండ్ చేశారు. మంగళవారం లీకేజీకి బాధ్యత వహిస్తూ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వెంటనే రాజీనామా చేయాలని ఖమ్మం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదుట పూలే ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్‌సీ బోర్డును రద్దుచేసి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల సమస్యలపై దశలవారిగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు భద్రూనాయక్, మహాజన విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్, నాయకులు సాయి, గణేష్, రాజేష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

అమరుల వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

ఖమ్మంమయూరిసెంటర్: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి కార్యక్రమాల్లో భాగంగా ఖమ్మంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈ శిబిరాన్ని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యుడు నానబాల రామకృష్ణ మాట్లాడుతూ దేశవిముక్తి కోసం జరిగిన పోరాటంలో అమరులైన వారి ఆశయ సాధనకు యువత, విద్యార్థులు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు ఏనుగు గాంధీ, సిద్దినేని కర్ణకుమార్, మందా వెంకటేశ్వర్లు, ఎండీ.జాకీరుద్దీన్, ఇటికాల రామకృష్ణ, మల్లెబోయిన ఉపేందర్, మోసం యుగేందర్, గణపారపు ఉపేందర్, ఉసికల రవి, మద్దోజు శ్రావణ్, పెద్దపాక నాగరాజు, బోయిన కృష్ణంరాజు, చిర్రా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న నాయకులు

గరిడేపల్లి పంచాయతీ అభివృద్ధిపై సమీక్ష

కామేపల్లి(కారేపల్లి): మండల పరిధిలోని గరిడేపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని సర్పంచ్ ధరావత్ రాంజీ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, పురోగతిపై చర్చించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలు తదితర శాఖల్లో సాధించిన ప్రగతిని గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మాలోతు రాజ్‌కుమార్, పాఠశాల హెచ్‌ఎం గుడిపూడి శ్రీనివాసరావు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4, 5 డివిజన్ల పరిధిలోని యూపీహెచ్‌కాలనీ, బాలాజీనగర్‌లకు రూ.40 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ల పనులకు మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతిరెడ్డి, నాయకులు కోలేటి రాధాకృష్ణ, జోగుపర్తి ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షం, ఫ్రాన్సిస్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి కుర్చీలు, పుస్తకాలు..



అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న మేయర్, కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని చర్చి కాంపౌండ్ మహాత్మాగాంధీ పార్క్ గ్రంథాలయానికి కార్పొరేషన్ నుంచి 30 స్టడీ కుర్చీలు, రూ.20 వేల విలువైన పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను విడుదల చేశారు. మంగళవారం వీటిని మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభిలు స్థానిక కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ వెంకట్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు అందజేశారు. అనంతరం అభ్యర్థులతో మేయర్, కమిషనర్ మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

కేఎంసీలో కమిషనర్ జన్మదిన వేడుకలు..

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ సురభి జన్మదిన వేడుకల సందర్భంగా మేయర్ తన చాంబర్‌లో మంగళవారం కమిషనర్‌తో కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ ఫాతిమ జోహర, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు, డీఈలు, ఏఈలు, ఆర్ఓ పాల్గొన్నారు.

ముందుతరం కవులకు సత్కారం అభినందనీయం

ఖమ్మంగాంధీచౌక్: ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ముందుతరం కవులను గుర్తించి గౌరవించడం అభినందనీయమని జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి ఆర్.డానీరూత్ తెలిపారు. ఖమ్మం ఎన్నెస్పీ క్యాంప్‌లోని జీవనసంధ్య ఆశ్రమంలో మంగళవారం జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యాన ప్రపంచ కవితా దినోత్సవాన్ని నిర్వహించారు. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షుడు మువ్వా శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అదనపు న్యాయమూర్తి డానీరూత్ మాట్లాడుతూ నాటి కవులు, సాహితీవేత్తలను కవితా దినోత్సవం రోజున సత్కరించడాన్ని అభినందించారు. అనంతరం ఆచార్య పులికొండ సుబ్బాచారి, ఏసీపీ పీ.వీ.గణేష్, విద్యావేత్త రవిమారుత్‌తో పాటు బుగ్గవీటి శ్రీధర్, అట్లూరి వెంకటరమణ, పగిడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడారు. కవులు, సాహితీవేత్తలు చేకూరి శ్రీనివాస్‌రావు, కొరండ రామాచార్యులు, మేడిపల్లి వెంకటలక్ష్మీనారాయణ, రామడుగు నరసింహాచార్యులు, శాగంటి కృష్ణమూర్తి, అప్పారావు, పాలపర్తి వజయభాస్కర్, తాటికొండల నర్సింహారావు, పరాశరం ప్రసాదరావు, మాటేటి రామారావు, సత్తెనపల్లి నర్సింహాచారి, శామవరపు కాంతేశ్వరరావు, ప్రసాద్‌బాబు, ముదిగొండ శ్రీరామశాస్త్రి, కన్నెబోయిన అంజయ్య, కపిల రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానం గ్రహీతలతో అతిథులు

డబుల్ బెడ్‌రూం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

ఖమ్మం మామిళ్లగూడెం: సొంత స్థలం ఉన్న హమాలీ కార్మికులకు రూ.5 లక్షలు స్కీమ్‌తో పాటు అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని హమాలీ అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో తిరుపతిరావు, కృష్ణ, రమేష్, ప్రసాద్, రామారావు, శ్రీను, భద్రం పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న సంధ్యారాణి

ఖమ్మంరూరల్: సఖీ కేంద్రం ద్వారా మహిళలు, వయోవృద్ధులు, వికలాంగులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని శాఖ సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం మండలంలోని తీర్థాలలో సఖీ కేంద్రం అందిస్తున్న సేవలపై జరిగిన అవగాహన సదస్సుల్లో ఆమె మాట్లాడారు. మహిళలు, చిన్నారులపై జరిగే హింసను అరికట్టేందుకు మహిళలకు సఖీ కేంద్రం అండగా ఉంటుందని, ఆపద సమయంలో 181 మహిళా హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చేపట్టిన జన చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 23న సాయంత్రం 5 గంటలకు ఖమ్మం గాంధీచౌక్‌లో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. ఖమ్మం సుందరయ్య భవనంతో పాటు పార్టీ త్రీ టౌన్ కార్యాలయంలో మంగళవారం వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో ఆయన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రా శ్రీకాంత్‌తో కలిసి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడమే లక్ష్యంగా యాత్ర చేపట్టారని తెలిపారు. ఈ మేరకు ఖమ్మంలో జరిగే సభకు పార్టీ శ్రేణులు, ప్రజలుపెద్దసంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. కాగా, ఈ సభలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు సీపీఎం రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశాల్లో నాయకులు వై.విక్రమ్, ఎర్రా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, నర్రా రమేష్, గౌస్, మచ్చా సూర్యం, భుక్యా ఉపేంద్ర, హుస్సేన్, భద్రం, కాంపాటి వెంకన్న, డి నాగరాజు, నాగేశ్వరరావు, ఫకీర్ సాహెబ్, భూక్యా శ్రీనివాసరావు, పత్తిపాక నాగసులోచన, సైదులు, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

తిరుమలాయపాలెంలో ప్రచారం..

తిరుమలాయపాలెం: సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీరభద్రం చేపట్టిన జనచైతన్య యాత్ర ఈనెల 24న తిరుమలాయపాలెంకు చేరుకోనున్న సందర్భంగా విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈమేరకు పలు గ్రామల్లో మంగళవారం ప్రచారం చేశారు. పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నాయకులు స్వామి, నర్సయ్య, తుల్లూరి నాగేశ్వరరావు, వేగినాటి వెంకట్రావు పాల్గొన్నారు.